వైదురు
# కడప-అన్నమయ్య వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
ఆదివారం 15 నవంబర్ 2026

## ట్రాఫిక్ పీఎస్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ బాలస్వామిరెడ్డి



ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 14, ప్రభాతవార్త:

వార్షిక పోలీసు స్టేషన్ తనిఖీలో భాగంగా శనివారం ప్రొద్దుటూరు డీఎస్పీ బాలస్వామి రెడ్డి ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధులు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. అనంతరం ట్రాఫిక్ పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించి పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్టు వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై సూచనలు చేశారు. ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.భాస్కర్, ఎస్సై ఎం.భాస్కర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బన్నుల అలంకరణలో స్వయంభూ శ్రీ లక్ష్మినరసింహ స్వామి



గోపవరం, నవంబర్ 14, ప్రభాతవార్త :

గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు కార్తీకమాసం స్వామి అమ్మవారికి వైభవంగా అభిషేకం హోమం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేకంగా 1100 బన్నులతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి వచ్చిన భక్తులు మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారి మూల విరాట్ అలంకరణ చాలా కన్నులకు కనువిందుగా ఉంది అని స్వామి, అమ్మ వారిని చూస్తూ ఉంటే వారు మా సమస్యలను చూసి అలాగే మా మనసులో ఉన్న బాధని మా సమస్యకు వారు పరిష్కారం తెలిపినట్లుగా మా మనసుకు భావం కలుగుతూ ఉంటుందని వచ్చిన భక్తులు తెలిపారు, తదుపరి అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు వల్లేర వారి పల్లె గ్రామానికి కలవాయి. శ్రీవాసులు రెడ్డి ధర్మపత్ని సుభాషిణి వీరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రామపంచాయతీ నామినేషన్లు

### జిల్లాలో 67 క్లస్టర్ నామినేషన్ కేంద్రాల ఏర్పాటు

### అభ్యర్థులు నిర్భయంగా నామినేషన్ వేసుకునే వాతావరణం

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



రాజంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:

నేటి నుంచి ప్రారంభం కానున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలలో భాగంగా అభ్యర్థులు నిర్భయంగా నామినేషన్లు వేసుకునే వాతావరణం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వెల్లడించారు.జిల్లాలోని 67 క్లస్టర్ కేంద్రాలలో నామినేషన్ల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పోలీసు, రెవెన్యూ యంత్రాంగంతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ప్రతి అభ్యర్థికి ప్రశాంతమైన వాతావరణంలో నామినేషన్ దాఖలు చేసుకునే అవకాశం కల్పించడం జిల్లా యంత్రాంగం బాధ్యతని కలెక్టర్ పేర్కొన్నారు. ఎవరైనా భయపెట్టినా, అడ్డంకులు సృష్టించినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎన్నికల అధికారులు, పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉండి తగిన రక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా తమ నామినేషన్లను నిర్భయంగా దాఖలు చేసుకోవాలని ఆయన కోరారు. సవరించిన నామినేషన్ కేంద్రాల జాబితా విడుదగ్రామ పంచాయతీల రెండో సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా మొదటి విడత ఎన్నికల నిర్వహణకు సంబంధించి సవరించిన నామినేషన్ కేంద్రాల క్లస్టర్ల జాబితా ప్రకారం అభ్యర్థులు తమ గ్రామ పంచాయతీకి కేటాయించిన క్లస్టర్ నామినేషన్ కేంద్రంలోనే నామినేషన్ పత్రాలను దాఖలు చేయాలని కలెక్టర్ సూచించారు. మొదటి విడతలో జిల్లాలోని మొత్తం 13 మండలాలకు సంబంధించి 67 క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారని,ప్రతి క్లస్టర్ పరిధిలో ఒకటి నుంచి ఐదు గ్రామ పంచాయతీలను చేర్చారన్నారు. అభ్యర్థుల సౌకర్యం కోసం ప్రతి మండలంలో అవసరమైన రిజర్వ్ క్లస్టర్లను కూడా కేటాయించారన్నారు.బద్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల్లో బద్వేల్‌లో 4, అట్లూరులో 5, బి.కోడూరు లో 4, గోపవరంలో 3, కలసపాడులో 4, పోరుమామిళ్లలో 6, శ్రీ అవధూత కాశీనాయన మండలంలో 6 క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు.కడప రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఒంటిమిట్టలో 4, సిద్ధవటంలో 6 క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను కేటాయించారు. రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో నందలూరులో 4, రాజంపేటలో 11, టి.సుండుపల్లిలో 4, వీరబల్లిలో 6 క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఈ క్లస్టర్ల పరిధిలో పోలింగ్ తేదీ నవంబర్ 26గా నిర్ణయించడం జరిగిందన్నారు.తమ గ్రామ పంచాయతీకి కేటాయించిన కేంద్రాన్ని ముందుగానే తెలుసుకోవాలన్నారు.అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి ముందే తమ గ్రామ పంచాయతీ ఏ క్లస్టర్ పరిధిలో ఉందో సవరించిన జాబితా ద్వారా తెలుసుకోవాలన్నారు. సంబంధిత గ్రామ పంచాయతీకి కేటాయించిన నామినేషన్ కేంద్రంలోనే పత్రాలు సమర్పించాలని, ఇతర కేంద్రాల్లో దాఖలు చేసిన నామినేషన్లు చెల్లుబాటు కావని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి అభ్యర్థికి సమాన అవకాశం కల్పించేలా, ఎలాంటి భయాలు, ఒత్తిళ్లు లేకుండా నామినేషన్ల దాఖలు నుంచి పోలింగ్ వరకు ప్రశాంత వాతావరణం ఉండేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## వైసీపీ నుంచి టిడిపిలోకి

# 200 కుటుంబాలు చేరిక

### మాజీ ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అనుచరులు కుటుంబ సభ్యులు మంత్రి సమక్షంలో టిడిపిలోకి చేరిక



సుదర్శన్ రెడ్డికి కండవాగప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లిలోని వైసీపీకు చెందిన మాజీ ఎంపీపీ మధ్యరేవుల సుదర్శన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు ఆయన అనుచరులు సుమారు 200 కుటుంబాలు శనివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో సుదర్శన్ రెడ్డి స్వగృహంలో వైసీపీని పార్టీని వీడి టిడిపి కండువా కప్పుకున్నారు సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గౌరవంగా వైసిపి కార్యకర్తలు నాయకులు సుదర్శన్ రెడ్డిని కండవాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సామాన్యులు కూడా న్యాయం జరుగుతుందని జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో రాష్ట్రంలో 90శాతం విజయాలు సాధించామని తెలుగుదేశం పార్టీ అంటే అభివృద్ధి అని అందరికీ తెలుసు అందుకోసమనే చాలామంది వైసిపి నుంచి టీడీపీలోకి వస్తున్నారని ఆయన అన్నారు. టిడిపిలో వచ్చిన వారందరినీ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటూ ముందుకు సాగుతామన్నారు సుదర్శన్ రెడ్డి 2004 నుంచి క్రియాశీలకంగా కాంగ్రెస్ వైసిపి పార్టీలో ఎన్నో పదవులు మార్కెట్ యార్డ్ చైర్మన్, జడ్పీటిసి, ఎంపీపీ పదవులు అనుభవించారు ఈరోజు వైసీపీని వీడి టిడిపికి రావడం ఎంతో సంతోషకరమన్నారు పార్టీ కోసం కష్టపడి వారికి అన్ని విధాల ఆదుకుంటాం పదవులు కూడా ఇస్తామన్నారు. స్థానిక ఎన్నికల్లో లక్కిరెడ్డిపల్లి మండలంలోని 16 పంచాయితీల్లో టిడిపి జెండాను ఎగరవేయాలి అన్నారు. రాయచోటి నియోజకవర్గం లోని 85 గ్రామపంచాయతీలు కూడా టిడిపి గెలవబోతున్నామని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి సైనికుడిలా పని చేస్తే పార్టీ గుర్తింపు ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నాడని చాలామంది ఆయన చేసే అభివృద్ధి కార్యక్రమాలను చూసి కలిసికట్టుగా ముందుకు వస్తున్నారు అన్నారు అందరూ కలిసికొని గ్రామపంచాయతీలను వార్డు మెంబర్లు గెలిపించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రాయచోటి మున్సిపల్ చైర్మన్ బోనమలకు ఖాదర వల్లి, జడ్పీటిసి ఎలమనమోహన్, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రెడ్డి యాదవ్, మాజీ ఎంపీపీ అమ్మబదిన రెడ్డయ్య, క్లస్టర్ ఇంచార్జి శంకరపు జయరాం, రాయచోటి నియోజకవర్గం టిడిపి మైనార్టీ జనరల్ సెక్రెటరీ షేక్ ఆరిఫ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షపినాయక్, టిడిపి సీనియర్ నేతలు పాపయ్య, కొండూరు వెంకటరామరాజు, నూతన ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన

# పోలీస్ బందోబస్తు

### జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్



రాజంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త

జిల్లాలో పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలన్నారు.నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరు ప్రతినిధులకు మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు.జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ 30, సెక్షన్ 163నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నాయన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ర్యాలీలు, ఊరేగింపులు, గుంపులుగా రావడం పూర్తిగా నిషేధం అన్నారు.నామినేషన్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా, ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.ప్రశాంతమైన, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# కేసులు నమోదు

### బద్వేల్ నియోజకవర్గంలో ఎన్నికలకు పటిష్ట భద్రత

### 500 మంది పోలీసులతో బందోబస్తు

### మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్



బద్వేలు, నవంబర్ 14 , ప్రభాతవార్త

స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఎన్నికల బందోబస్తు కోసం 500 మంది పోలీస్ సిబ్బందిని మోహరించినట్లు ఆయన వెల్లడించారు. శనివారం బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో ప్రతి మండలానికి ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని, సమస్యాత్మక ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచినట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కోసం బద్వేల్‌లో 25 క్లస్టర్లను ఏర్పాటు చేసి, ఆయా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో వాహనాల రాకపోకలను నిషేధించినట్లు తెలిపారు. అభ్యర్థితో పాటు బలపరిచే వ్యక్తి, సాక్షి లేదా ఒక సహాయకుడికి మాత్రమే విడతల వారీగా అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరైనా నామినేషన్ దాఖలు చేసే ప్రక్రియకు ఆటంకం కలిగించినా, అభ్యర్థులను అడ్డుకునేందుకు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని డీఎస్పీ హెచ్చరించారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, ప్రజలు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ సమావేశంలో అర్బన్ సీఐ రామకృష్ణ, రూరల్ సీఐ కృష్ణయ్య, పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.

## రేకులకుంటలో 100 ఎకరాల

# ప్రభుత్వ భూమి మాయం



బ్రహ్మంగారిమఠం నవంబర్ 14, ప్రభాతవార్త::

బ్రహ్మంగారిమఠం మండలం రేకులకుంట గ్రామపంచాయతీలో ప్రభుత్వ భూమి పెద్ద ఎత్తున కబ్జాకు గురైంది. ఏకంగా 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని ఆక్రమించినా అధికారులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ భూమి ఆక్రమణ జరుగుతుందని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, రెవెన్యూ అధికారులు నత్తనడక నడుస్తున్నారు. చర్యలు తీసుకోకపోవడంతో ఆక్రమణదారులు మరింత రెచ్చిపోతున్నారు. అధికారుల నిరక్ష్యమే కబ్జాదారులకు వరంగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు.ఆక్రమణతో ఆగకుండా, కబ్జాదారులు ఏకంగా ఫోర్జరీ రికార్డులను సృష్టించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నకిలీ పట్టాలు, తప్పుడు సర్వే నంబర్లతో ప్రభుత్వ భూమిని తమ సొంత భూమిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. దీనికి కొందరు ఉద్యోగులు కూడా సహకరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.తహసీల్దార్ వివరణ కోరగా ప్రభుత్వ భూమి ఆక్రమణ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అన్నారు.

## మేడవారిపల్లిలో

# వైసీపీకి షాక్

### టిడిపిలో చేరిన 30 కుటుంబాలు



జగన్మోహన్ రాజు సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి వర్గీయులు

వార్త 2వ పేజీలో

## నామినేషన్ కేంద్రాలకు రిటర్నింగ్

# అధికారుల నియామకం

గాలివీడు, నవంబర్ 14, ప్రభాతవార్త:

మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు, 182 వార్డులకు నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం 17 గ్రామ పంచాయతీలను ఆరు క్లస్టర్లుగా విభజించి, ఆరు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాలకు ఆరుగురు రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), ఆరుగురు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను (ఏఆర్వోలు) నియమించింది.

**నామినేషన్ కేంద్రాల వారీగా అధికారుల వివరాలు:**

గాలివీడు: ఆర్వోగా వెంకటరామిరెడ్డి, ఏఆర్వోగా నాగరాజు. గోరాన్ చెరువు: ఆర్వోగా వెంకటసుబ్బయ్య, ఏఆర్వోగా ప్రసాద్. నూలివీడు: ఆర్వోగా రెడ్డన్న, ఏఆర్వోగా సికిందర్ భాష. పందికుంట: ఆర్వోగా బాబు, ఏఆర్వోగా మహమ్మద్ ఇలియాస్... వెలిగల్లు: ఆర్వోగా కిషోర్ నాయక్, ఏఆర్వోగా మస్తాన్ వలి... అరవీడు: ఆర్వోగా సులోచన, ఏఆర్వోగా రాజా.ఈ మేరకు నియమితులైన అధికారులు శనివారం ఎంపీడీవోతో సమావేశమై, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సామగ్రిని తీసుకొని తమకు కేటాయించిన నామినేషన్ కేంద్రాలకు బయలుదేరారు. నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైనప్పటి నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆయా కేంద్రాల్లో విధులు నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.

## కొర్రపాడులో బోర్ల మరమ్మతులు పూర్తి

### ప్రభాతవార్త కథనానికి అధికారుల తక్షణ స్పందన!

### 15 రోజుల తాగునీటి కష్టాలకు పరిష్కార దిశగా చర్యలు..

### వార్తా కథనంతో కదిలిన అధికారులు.. గ్రామస్థుల హర్షం



ముద్దనూరు, నవంబర్ 14 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ ప్రచురించిన ప్రభాతవార్త కథనానికి సంబంధిత అధికారులు స్పందించి కొర్రపాడు గ్రామంలో బోర్ల మరమ్మతులు చేపట్టారు. ముద్దనూరు మండలంలోని కొర్రపాడు గ్రామ రామిరెడ్డి ఫ్లాట్స్‌లో గత 15 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రభాతవార్త దినపత్రికలో ప్రముఖంగా ప్రచురించిన విషయం తెలిసిందే. తాగునీటి కోసం మహిళలు, కుటుంబ సభ్యులు హ్యాండ్‌బోర్లు, వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితిపై కథనం ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సంబంధిత అధికారులు స్పందించారు. గ్రామంలోని బోర్లకు మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రజల కనీస అవసరమైన తాగునీటి సమస్యపై స్పందించి మరమ్మతులు చేపట్టడం పట్ల గ్రామస్థుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి సత్వర చర్యలు తీసుకున్న అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, వాటి పరిష్కారానికి దోహదపడేలా వార్తా కథనాలు నిలుస్తున్నాయనడానికి ఈ ఘటన నిదర్శనంగా నిలిచింది.ప్రజా సమస్యపై స్పందించి చర్యలు చేపట్టిన అధికారులకు.. స్పందనకు వందనం!

## హోరాహోరీగా అండర్-17 నెట్‌బాల్ పోటీలు

### సెమీఫైనల్స్‌కు చేరిన నాలుగు జట్లు



మదనపల్లె, ఆగస్టు 14, ప్రభాతవార్త :

రూరల్ మండలం సిటిఎం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గత రెండు రోజులుగా జరుగుతున్న స్కూల్ గేమ్స్ అండర్-17 నెట్‌బాల్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఇందులో బాలుర మొదటి తూర్పు గోదావరి, ప్రకాశం జిల్లా జట్లుమధ్య జరిగిన పోటీల్లో 19-5 గోల్స్‌తో తూర్పు గోదావరి జట్టు గెలుపొందింది. ఈస్ట్‌గోదావరి, అనంతపురం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌తో గోదావరి 12-5 స్కోర్స్‌తో గెలిచింది. విశాఖపట్టణం,క్రిష్ణాజిల్లా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో విశాఖపట్టణం 20-0తో గెలిచింది. నెల్లూరు, చిత్తూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో నెల్లూరు 13-10స్కోర్‌తో గెలిపొందింది. తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖపట్టణం, నెల్లూరుజట్లు సెమీ ఫైనల్స్‌కు చేరాయని స్కూల్ గేమ్స్ కార్యదర్శి రమేష్, జయాక్రిష్టిలు తెలిపారు. నిర్వాహకులుగా నాగరాజు, రమేష్‌బాబులు వ్యవహరించారు.

### పదవులు పొందిన నాయకులు

# ప్రజల కోసం పని చేయాలి

### ప్రజా బలంతోనే ఎన్నికల్లో గెలవాలి

### టిడిపి మండల ఇన్‌చార్జ్ రఘునాథ్ రెడ్డి



వేంపల్లి: నవంబర్ 14 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవులు పొందిన నాయకులు తమ స్వార్థం కోసం కాకుండా ప్రజల కోసం, ప్రజల కోసం పని చేయాలని టిడిపి మండల ఇన్ చార్జ్ రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యుల ఎంపికపై టిడిపి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ .మిగతా 2పేజీలో

## నిబంధనల మేరకే టెండర్ల ప్రక్రియ

### ఆరోపణలన్నీ నిరాధారం

### జీఎంఆర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ స్పష్టీకరణ



మదనపల్లె, నవంబర్ 14, ప్రభాతవార్త :

కళాశాల పరిపాలనలో నిబంధనలు అతిక్రమించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటున్నందునే తనపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు. తనపై వస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారమైనవని ఆయన కొట్టిపారేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళాశాల అవసరాల నిమిత్తం చేపట్టే టెండర్ల ప్రక్రియను పూర్తిగా ప్రభుత్వ నిబంధనల మేరకే నిర్వహిస్తున్నామని, ఇందులో ఎలాంటి అవకతవకలకు తావులేదన్నారు. హాస్టల్ విద్యార్థుల నుంచి వసూలు చేసిన నగదును కోటిరెడ్డి అనే సిబ్బంది సకాలంలో కళాశాల ఖాతాలో జమ చేయకపోవడంతో తాను నోటీసులు జారీ చేశానన్నారు. అలాగే, విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసిన సమయంలో బిల్లులపై తేదీలు వేయకుండా ఆ సొమ్మును రెండు మూడు నెలల పాటు జమ చేయకుండా అవసరాలకు వాడుకుని, ఆ తర్వాత బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు గుర్తించామన్నారు. మరియు ఆఫీసులో ఉండవలసిన రికార్డులు మాయం అవుతున్న విషయాన్ని ప్రశ్నించటం వల్ల ఆఫీస్ సిబ్బంది, కొందరు అధ్యాపకులు తనపై కక్ష పెంచుకుని అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష హాల్లో యూనిఫామ్ లేని విద్యార్థులను బయటకు పంపిన ఉపాధ్యాయుడిని మరియు ఉపాధ్యాయురాలి మీరు ఐడీ కార్డులు ధరించారా..? అని మాత్రమే తాను ప్రశ్నించానని, అయితే తాను అసభ్యంగా మాట్లాడినట్లు వక్రీకరించి ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ఇలాంటి అసత్య ఆరోపణలన్నింటిపైనా ఉన్నత స్థాయి కమిటీ ఇప్పటికే విచారణ పూర్తి చేసిందని, త్వరలోనే పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## ట్రైబల్ బాలికల హైస్కూల్లో ప్రపంచ మధుమేహ దినోత్సవం




పీలేరు, నవంబర్ 14, ప్రభాతవార్త:

ఆరోగ్యకరమైన రేపటి కోసం మధుమేహం వ్యాధి ఎలా రాదు,వస్తే నివారణ చర్యలపై ప్రతి విద్యార్థికి అవగాహన ఎంతో అవసరమని తలుపుల పి.హెచ్.సి వైద్యాధికారిణి గిరీష అన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పీలేరు ట్రైబల్ బాలికల హై స్కూల్/హాస్టల్ విద్యార్థులకు అవగాహనతో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి , మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మరియు ర్యాలీ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీగిరీష మాట్లాడుతూ మధుమేహం అనేది శాశ్విత నివారనే లేని ఓ..దీర్ఘకాలిక ఆరోగ్య సమస్య అని, శరీరంలో తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి కానప్పుడు, గ్లూకోస్ కణాలకు చేరకుండా రక్తంలోనే నిలిచి పోవడం వల్ల, రక్తములో చక్కర స్థాయి అధికంగా పెరిగే పరిస్థితిని మధుమేహం వ్యాధి అంటామని. అధిక దాహం, మూత్రవిసర్జన, అలసట, బద్ధకం, చూపు మందగించడం, బరువు తగ్గడం, మొదలగు లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలోనే ఆసుపత్రికి వ్యాధి నిర్ధారణ చేయించుకుని చికిత్స మరియు సూచించిన కొన్ని ఆరోగ్య నియమాలతో సమస్యను అదుపులో ఉంచుకోవాలని, వివరించారు. తర్వాత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, ఉపాధ్యాయులకు మధుమేహం వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి,వ్యాధి దరిచేరకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన నివారణ చర్యలతో పాటు మేలైన జీవన శైలి చక్కగా ఉపకరిస్తుంది తెలిపి పిల్లలచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య, ఏఎన్ఎం భార్గవి, సిహెచ్ఓ నాగముత్యం, ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## దోమతెరలు వాడండి ఆరోగ్యంగా ఉండండి



సంబెపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :

దోమతెరలు వాడి ఆరోగ్యంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి రామ చంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణానికి సమీపంలో జగనన్న కాలనీ నందు దోమతెరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి వాటి నివారణ గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కాలనీలోని ప్రజలకు తెలియజేశారు ప్రజలకు దోమతెరల వలన కలిగే ఉపయోగం తెలియజేసి దోమతెరలను కచ్చితంగా వాడుకునే విధంగా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మలేరియాసబ్ యూనిట్ ఆఫీసర్ జి.శ్రీనివాస్ నాయక్, సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పర్యవేక్షకులు యం. దేవేంద్రరెడ్డి, ఎ.యం.యం. పార్వతమ్మ పాల్గొన్నారు.

## కిచెన్ గార్డెన్ పెంపకం పై విద్యార్థులకు అవగాహన



సంబేపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:

ఆరోగ్యవంతమైన కూరగాయలు ఆకుకూరలు కిచెన్ గార్డెన్ ద్వారా పొందవచ్చుని రాయచోటి బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వి.వి. సునీత పేర్కొన్నారు. శనివారం బాలల దినోత్సవం బాలల హరిత మహోత్సవం సందర్భంగా పాఠశాలలో కిచెన్ గార్డెన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హార్ట్ ఫుల్ నెస్ మెండర్ మణిదీప్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ మనోజ్ విద్యార్థులకు పలు సూచనలు సలహాలను ఇచ్చారు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరి శుభ్రతపై అవగాహన కల్పించారు. కిచెన్ గార్డెన్ ద్వారా నాణ్యమైన కూరగాయల తో పాటు ఆకుకూరలు తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉండవచ్చు అన్నారు బాలల దినోత్సవం పై చాచా నెహ్రూ గురించి విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు జరిగేలా చర్యలు చేపట్టాలి

### ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు



సిద్దవటం, నవంబర్ 14 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ప్రతి అభ్యర్థి ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో నామినేషన్ దాఖలు చేసేలా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలని ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. శనివారం రాత్రి సిద్దవటం మండలంలో ఎన్నికల బందోబస్తు విధులకు వచ్చిన పోలీసు సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. నామినేషన్లు వేసేందుకు వచ్చే అభ్యర్థులను ఎవరైనా అడ్డుకున్నా, నామినేషన్ పత్రాలను చించివేసినా ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం ఎస్సై హారిక పాల్గొన్నారు.

## మేడవారిపల్లిలో వైసీపీకి షాక్

### టిడిపిలో చేరిన 30 కుటుంబాలు



రాజంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:

రాజంపేట మండలం, హెచ్. కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని మేడావారిపల్లి గ్రామంలో ఎన్నికల వేళ వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. వైసిపి వర్గీయులు అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. 30 కుటుంబాలు వారు రాజంపేట పార్లమెంట్ మహిళా అధికార ప్రతినిధి హస్తి ప్ర మీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై వారికి పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో మేడ ప్రభాకర్ రెడ్డి, మేడ ఆది నారాయణ రెడ్డి,మేడ రామచంద్ర రెడ్డి, మేడ చంద్రశేఖర్ రెడ్డి, మేడ శివరామి రెడ్డి, మేడ కుమారస్వామి రెడ్డి, మేడ యుగంధర్ రెడ్డి, మేడ ఎల్లారెడ్డి, మేడ ప్రసాద్ రెడ్డి, మేడ సుధీర్ రెడ్డి, మేడ చెంగల్ రెడ్డి, చొప్ప శ్రీనివాసుల రెడ్డి, చాముర్తి రెడ్డయ్య రాజు, చాముర్తి ప్రసాద్‌రాజు, కొండూరు సుబ్రమణ్యం, చాముర్తి నారాయణ రాజు, చాముర్తి అశోక్ రాజు, పోలిశెట్టి హరీష్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్, రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పార్టీ గ్రామీణ అధ్యక్షుడు మేడికొండ రవికుమార్, మండల కార్యదర్శి సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైద్యులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ హరిత

### పట్టణంలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, పార్కుల అభివృద్ధిపై చర్చ

బద్వేల్ అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త:

బద్వేల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఒక ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ప్రసాద్ దంత వైద్యశాల నిపుణులు డాక్టర్ జి. ప్రసాద్, డాక్టర్ హరిత ఆకాంక్షించారు. శనివారం సాయంత్రం వారు మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దివ్య తేజను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చైర్‌పర్సన్‌తో వారు చర్చించారు. అనంతరం డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ, బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో నెలకొన్న ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా మెరుగైన డ్రైనేజీ వ్యవస్థను, నాణ్యమైన సీసీ రోడ్లను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, పట్టణంలోని చిన్నారులు ఆడుకునేందుకు, పెద్దలు సేదతీరేందుకు అనుకూలంగా ఆహ్లాదకరమైన పార్కులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చైర్‌పర్సన్ కృషి చేసి, బద్వేల్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



# పండిట్ నెహ్రూ నవభారత నిర్మాత

### బాలలంటే నెహ్రూకు ఎంతో ఇష్టం డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :

స్వాతంత్ర సమరయోధులు, భారత తొలి ప్రధాని,ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, భారతరత్న స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ నవభారత నిర్మాత, అసలు సిసలు ప్రజాస్వామ్యవాది, రాజనీతిజ్ఞుడు,దార్శనికుడు, మదర్ ఇండియా మహా పుత్రుడు అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. శనివారం వేంపల్లి లో నారాయణ విద్యాసంస్థలో పండిట్ నెహ్రూ 137 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పండిట్ నెహ్రు నిజమైన దేశభక్తుడు అన్నారు. ధనిక కుటుంబంలో పుట్టి దేశం కోసం అలీపూర్ లక్నో, డెహ్రాడూన్,అల్మోరా జైలు గోడల మధ్య 9 సంవత్సరాల పాటు దుర్భర జైలు జీవితాన్ని గడిపారన్నారు. ఆరు సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. 17 సంవత్సరాల పాటు దేశ తొలి ప్రధానిగా నవభారత నిర్మాణానికి కృషి చేశారన్నారు.పంచశీల ప్రబోధకుడిగా, అలీనోద్యమ పితామహుడిగా, పంచవర్ష ప్రణాళికల ప్రాణదాతగా నెహ్రూ చరిత్ర సృష్టించాడని కొనియాడారు. నవభారతావనికి శాస్త్రీయ దృష్టి కల్పిస్తూ శాస్త్ర సాంకేతిక ప్రగతికి పునాదులు వేశారు.సాగునీటి ప్రాజెక్టులు,కర్మాగారాలు ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించడం నెహ్రు దూర దృష్టికి నిదర్శనం అన్నారు. నెహ్రూస్ఫూర్తితో కూటమి ప్రభుత్వం తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా వెలిగొండ, పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, అన్నమయ్య తదితర సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బాలబాలికలు అంటే నెహ్రూకు ఎంతో ఇష్టం. నేటి బాలలే రేపటి పౌరులు. వారిపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది అని నెహ్రూ త్రికరణ శుద్ధిగా నమ్మేవాడు. పిల్లలు ఆయనను చాచా నెహ్రు అని పిలిచేవారు.అందుకే చాచా నెహ్రూ పుట్టిన రోజు అయిన నవంబర్ 14వ తేదీని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తులసి రెడ్డి వివరించారు. ఉత్తమ పౌరులుగా ఎదగడమే నెహ్రూకు అందించే నిజమైన నివాళి అని తులసి రెడ్డి విద్యార్థులకు ఉద్బోధించారు.నెహ్రూ జయంతి కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల కరెస్పాండెంట్ కొట్టె నారాయణరెడ్డి, ప్రిన్సిపల్ విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ రాణి, యాంకర్ సంధ్య,విద్యాసంస్థల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,వెంకటేశు, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా ఉచిత రక్త పరీక్షలు, అవగాహన సదస్సు

కడప, నవంబర్ 14, ప్రభాతవార్త:

కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (అటానమస్) జంతుశాస్త్ర విభాగం జనవిజ్ఞాన వేదిక మరియు సి.వి. రామన్ సైన్స్ క్లబ్ (కడప డివిజన్) సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం 6:00 గంటల నుండి 9:30 గంటల వరకు కళాశాల క్రీడా మైదానంలో మార్నింగ్ వాకర్స్, విద్యార్థులు మరియు నగర ప్రజల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం, ఉచిత రక్త పరీక్షల శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ డయాబెటాలజిస్ట్ (షుగర్ వ్యాధి నిపుణులు) డాక్టర్ వారణాసి ప్రతాప్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వైద్య బృందం మార్నింగ్ వాకర్స్‌కు ఉచితంగా రక్తంలో చక్కెర స్థాయిలను (బ్లడ్ షుగర్) పరీక్షించి, తగిన వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వారణాసి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, "నేటి ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లోపించడం వల్ల మధుమేహం (డయాబెటిస్) వేగంగా విస్తరిస్తోంది. మధుమేహాన్ని ముందుగానే గుర్తించడం ద్వారా గుండె, కిడ్నీ, కంటి సంబంధిత తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా నడక, వ్యాయామం చేస్తూ, సమతుల్య ఆహారం తీసుకోవాలి. మధుమేహం ఉన్నవారు భయపడకుండా సరైన మందులు, జీవనశైలి మార్పులతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు" అని సందేశమిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి మాట్లాడుతూ, "సమాజ ఆరోగ్య పరిరక్షణలో విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకం. విద్యార్థులతో పాటు ప్రతిరోజూ కళాశాల మైదానానికి వచ్చే మార్నింగ్ వాకర్స్, నగర ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు జంతుశాస్త్ర విభాగం, జనవిజ్ఞాన వేదిక, సి.వి. రామన్ సైన్స్ క్లబ్ కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుందాం, చురుగ్గా ఉందాం, డయాబెటిస్‌ను జయిద్దాంఖి అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. కళాశాల డిబిటి స్టార్ కాలేజ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ వై. సావిత్రి మాట్లాడుతూ, "భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం (డిబిటి) సహకారంతో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు, సామాజిక ఆరోగ్య కార్యక్రమాలను కూడా నిరంతరం నిర్వహిస్తున్నా ము. జంతు శాస్త్ర విభాగాధిపతి డా. పి.రవిశేఖర్ మాట్లాడుతూ మధుమేహం వంటి జీవనశైలి వ్యాధుల పట్ల ప్రజలకు శాస్త్రీయ అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని, ఇందులో విద్యార్థులు మరియు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఎంతో అవసరమని" పేర్కొన్నారు. సి.వి. రామన్ సైన్స్ క్లబ్ (కడప డివిజన్) అధ్యక్షులు ఆర్. శ్రీనివాసుల రెడ్డి గారు మధుమేహం రావడానికి గల కారణాలు, వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, నియంత్రణ పద్ధతులపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోస్టర్, ఫోటో ప్రదర్శన ద్వారా మార్నింగ్ వాకర్స్‌కు, విద్యార్థులకు శాస్త్రీయంగా వివరిం చారు. ఈ కార్యక్రమంలో సి.వి. రామన్ సైన్స్ క్లబ్ (కడప డివిజన్) గౌరవ సలహాదారు డాక్టర్ బి. రామచంద్రయ్య, జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు డా. నరసింహ రావు, డా హరిప్రసాద్, జనవిజ్ఞాన వేదిక నగర అధ్యక్షులు వెంకట్రామరాజు, నగర ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, పలువురు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు మరియు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## ప్రజల కోసం పని చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరారు. వేంపల్లె మండల వ్యాప్తంగా ఉన్న 17 గ్రామ పంచాయతీల్లో విజయం సాధించడమే లక్ష్యం నాయకులు అందరూ సమిష్టి కృషి చేయాలని కోరారు. పులివెందులలో వైసిపి పార్టీకి బలమైన నాయకులు ఉన్న మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని అదే స్ఫూర్తితో టిడిపి నాయకులు, కార్యకర్తలు పంచాయతీ ఎన్నికలపై గెలుపు కోసం పోరాటం చేయాలని తెలిపారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సీనియర్ నేత షబ్బీర్‌కు మంచి అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. సర్పంచ్, వార్డు సభ్యులు పదవులు రాలేదని ఎవరూ కూడ బాధ పడవద్దని తెలిపారు. పదవులు రాని కార్యకర్తలకు కూడ ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చాలా మందికి చాలా రకాలుగా పదవులు గాని డీలర్ షిఫ్‌లు కాని ఇవ్వడం జరిగిందని తెలిపారు. పదవులు పొందిన వారు వ్యక్తులు తప్పులు చేస్తే పార్టీపై పడుతుందని తెలిపారు. ప్రతి రోజూ 2 గంటల పాటు ప్రజల కోసం పని చేస్తే ప్రజల మన్ననలు పొందడం జరుగుతుందని తెలిపారు. బాధ్యత లేకుండా ఉంటే వ్యవహరిస్తే చివరి అవకాశంగా మిగిలి పోతుంది అన్నారు. ఎన్నికల్లో గెలవాలంటే ప్రజా బలం తోనే గెలవాలని కోరారు. బిటెక్ రవి నాయకత్వం చాలా మందికి పదవులు వచ్చాయని తెలిపారు. ఈసమావేశంలో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, మండల మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వల్లీ,దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి, మొండోడ్ గౌస్, వీరభద్ర, వేమ కుమార్, కృష్ణ రెడ్డి,మహమ్మద్, జబిల్లాహ్, హుస్సేన్ పీరాన్,మడక శ్రీనివాసులుతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి అమలు చేయాలి



దువ్వూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:

వచ్చే నెల 2వ తేదీన జరిగే పంచాయతీ ఎన్నికల సర్పంచులకు గాను ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఈవోపీఆర్డి హరి కృష్ణ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిచే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 19వ తేదీన విడుదల అవుతుందని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారికి శిక్షణ ఇచ్చారు. అలాగే గ్రామాల్లో ఏ రోజుకు ఆరోజు సమాచారం సేకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## హార్సిలీ హిల్స్ పర్యాటకులపై తేనెటీగల దాడి


మదనపల్లెక్రైం, నవంబర్ 14 ప్రభాతవార్త.

జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్‌కు వచ్చిన పర్యాటకులపై శనివారం ఉదయం తేనెటీగలు దాడి చేయడంతో ఏడుగురు గాయపడ్డారు. వారంతా మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనపై జిల్లా ఆసుపత్రి అవుట్‌పోస్టు పోలీసుల కథనం మేరకు వివరాలు.. చిత్తూరుకు చెందిన పావని (32), నీరజ్ (31), భవతి (14), గురుప్రియ (20), మనోజ్ (34), సాహిత్ (18), చరిస్మా (23) ఉదయం హార్సిలీ హిల్స్ అందాలను తిలకించడానికి వెళ్లారు. ఘాట్ రోడ్డులో నిలబడి ప్రకృతి అందాలను తిలకిస్తున్న వీరిపై తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేయడంతో గాయపడ్డారు. వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకున్నారు. ఎవరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

## 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు శ్రీకారం

### నెహ్రూకు నివాళులు అర్పించిన గ్రంథాలయ సిబ్బంది

### వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన విద్యార్థులు



పులివెందుల, నవంబర్ 14 ప్రభాతవార్త :

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం పులివెందుల పట్టణంలోని గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించ నున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను విద్యార్థుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం, పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఏ. కృష్ణ కిషోర్ రెడ్డి, గ్రంథాల య సహాయకురాలు లక్షీ మ్మ నరసమ్మ, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుండుపల్లెలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహణ..

సుండుపల్లి, నవంబర్ 14,ప్రభాతవార్త :

సుండుపల్లి మండలంలో సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. సీఐ సురేష్ రెడ్డి,ఎస్ఐ అమర్నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు సుండుపల్లిలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది కవాతు నిర్వహిస్తూ ప్రజలకు భద్రతపై భరోసా కల్పించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టామని శాంతి భద్రతలకు విఘాతం కలిగించి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### ఎమ్మెల్యే షాజహాన్ భాషా



రామసముద్రం, నవంబర్ 14, ప్రభాతవార్త :

డిసెంబర్ 2న జరగనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో నేడు మదనపల్లి టీడీపీ కార్యాలయంలో రామసముద్రం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన కూటమి నాయకులతో ఎమ్మెల్యే షాజహాన్ భాషా గ్రామాల వారీగా విడివిడిగా సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో కూటమి సర్పంచ్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లోని నాయకులందరూ కలిసికట్టుగా ముందుకు సాగుతూ పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



కలకడ నవంబర్ 14 ప్రభాతవార్త:

గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది.మండల కేంద్రమైన కలకడ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. గత మూడు రోజుల క్రితం బస్టాండు పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ ఉండేవాడని కాలికి బలమైన కట్టు కట్టబడి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇతడు ఈ పరిసర ప్రాంతాలలో తిరుగుతూ రాత్రిపూట బస్టాండ్ ఆవరణములో ఉండేవారిని స్థానికులు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. అయితే మృతి చెందిన ఇతడు ఎవరో, ఏ ఊరికి చెందిన వాడో, తెలియడం లేదని వారు తెలిపారు. అయితే ఇతని ఎడమ చేతి పైన జయమ్మ అనే పేరు గల పచ్చబొట్టు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు ఇతనిని గుర్తించిన వారు ఎవరైనా 9440 900713 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఘనంగా చాచా నెహ్రూ జయంతి వేడుకలు



పీలేరు, నవంబర్ 14, ప్రభాతవార్త:

స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో పండిత జవహర్ లాల్ నెహ్రూ జయంతిని దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా నిర్వహిస్తున్న సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలను వేసి ఆయనకు నివాళులు అర్పిస్తున్న మండల విద్యాశాఖాధికారిణి పద్మావతి, సిఆర్పిలు జలకనూరి మురళీధర్ రాజు, నాగ రాజ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పీలేరు శాఖా గ్రంధాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం



పీలేరు నవంబర్ 14, ప్రభాతవార్త:

స్థానిక ఏవిఆర్ స్కూల్ కరెస్పాండెంట్. శోభా ప్రకాష్ ఆధ్వర్యంలో విద్యార్థులచే పీలేరు పట్టణ పురవీధులలో ర్యాలీని నిర్వహించడం జరిగింది. అనంతరం పీలేరు శాఖా గ్రంధాలయము నందు సరస్వతి దేవి, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వారి చిత్రపటానికి పూలమాల వేసి వారోత్సవాలు ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమంలో ఏవిఆర్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు కార్యాలయ సిబ్బంది. అశోక్ కుమార్, గ్రంథా లయ అధికారి అమరనాథ్ గ్రంథాలయ సహాయకులు డి.వెంకటేష్ పాల్గొని పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

## మానసా అమ్మవారిని దర్శించుకున్న కడప మేయర్ సువర్ణ



సిద్ధవటం, నవంబర్ 14, ప్రభాతవార్త:

సిద్ధవటం మండలంలోని కనుమలో పల్లె శివారులో వెలిసిన శ్రీ మానసాదేవి ఆలయంలో జరుగుతున్న వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా శనివారం కడప మేయర్ అమ్మవారిని దర్శించుకున్నారు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు ఆలయానికి వచ్చిన మేయర్ సువర్ణకు ఆలయ నిర్వాహకులు లక్ష్మయ్య ఘన స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు ఆలయ విశిష్టత గురించి తెలిపారు మొదటి వార్షికోత్సవ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన పూజలో పాల్గొనడం చాలా సంతోషకరమని ప్రతి ఒక్కరికి అమ్మవారి కృప కటాక్షాలు కలగాలని తెలిపారు భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్న ప్రసాదాలు సమకూర్చారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## గాలివీడులో ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



గాలివీడు, నవంబర్ 14, ప్రభాతవార్త:

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గాలివీడు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి ఎం.ఆర్.సి. నాయర్ తెలిపారు.ఈ సందర్భంగా వారం రోజులపాటు విద్యార్థులు, యువత, పాఠకులకు ఉపయోగపడేలా పలు కార్యక్రమాలు, వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడం, విజ్ఞానాన్ని విస్తరించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

## బాలల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు




గాలివీడు, నవంబర్ 14. ప్రభాతవార్త

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గాలివీడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన (ఎస్సే రైటింగ్) పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బాలికల దినోత్సవం ప్రాముఖ్యత, బాలల హక్కులు, ప్రతి చిన్నారికి విద్య, సమాన అవకాశాలు, రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకత గురించి విద్యార్థినులకు వివరించారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవడానికి గల కారణాలను, పిల్లల పట్ల ఆయనకు ఉన్న ప్రేమాభిమానాలను కూడా తెలియజేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక అవగాహన పెంపొందించడమే ఇలాంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శిల్పా, ఉపాధ్యాయినులు, విద్యార్థినులతో పాటు రెడ్స్ స్వచ్ఛందసంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ భారతి, ఎన్ఎఫ్ నాగేశ్వరి పాల్గొన్నారు.

# ఉల్లి పరిశోధన కేంద్రం, నాఫెడ్ సంస్థలకు భూములు కేటాయించాలి

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు బీపీ వెంకట ప్రతాపరెడ్డి విజ్ఞప్తి

మైదుకూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:
మైదుకూరు ప్రాంత అభివృద్ధితో పాటు ఉల్లి రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఉల్లి పరిశోధన కేంద్రం(ఎన్ హెచ్ ఆర్ డి ఎఫ్), నాఫెడ్(ఎన్ ఏ ఎఫ్ ఈ డి) సంస్థలకు గతంలో ప్రతిపాదించిన భూములను త్వరితగతిన కేటాయించాలని బిజెపి సీనియర్ నాయకుడు బీపీ వెంకట ప్రతాపరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 జనవరి 18న ముఖ్యమంత్రి మైదుకూరు పర్యటనకు వచ్చిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఉల్లి పరిశోధన కేంద్రం(ఎన్‌హెచ్ఆర్‌డిఎఫ్), నాఫెడ్ సంస్థల ఏర్పాటుకు భూముల కేటాయింపు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మైదుకూరు మండలం వనిపెంట రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 16711, 16712, 16721, 16722లో జలవనరుల శాఖకు చెందిన తెలుగు గంగ ప్రాజెక్టు భూముల్లో 27 ఎకరాలకు పైగా భూమిని ఉల్లి పరిశోధన కేంద్రానికి కేటాయించేందుకు కడప జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు భూమి కేటాయింపుపై తుది నిర్ణయం తీసుకోలేదని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉల్లి పరిశోధన కేంద్రానికి ఉచితంగా భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఎస్. మైదుకూరు మండల పరిధిలోని ఎన్. మైదుకూరు గ్రామంలోని సర్వే నంబర్లు 1124, 1125, 1126లో నాఫెడ్ సంస్థకు 7.58 ఎకరాల భూమిని ఎకరాకు రూ.20 లక్షల చొప్పున కేటాయించాలని గతంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపి భూమి కేటాయింపు ఉత్తర్వులు కూడా జారీ చేసినట్లు వివరించారు. అయితే కొన్ని చిన్న మార్పులతో తిరిగి ఉత్తర్వులు జారీ చేసి, నాఫెడ్ సంస్థకు భూమిని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ రెండు అంశాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపి త్వరితగతిన పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు భూములు కేటాయించడం ద్వారా మైదుకూరు ప్రాంత అభివృద్ధికి, ఉల్లి రైతులకు మేలు చేకూరేలా చర్యలు తీసుకోవాలని బీపీ వెంకట ప్రతాపరెడ్డి విజ్ఞప్తి చేశారు.


సీఎంకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం ఫైల్ ఫోటో

## రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 14 ప్రభాతవార్త
ప్రొద్దుటూరు టిడిపి పట్టణ అధ్యక్షులు, 27వ వార్డు కౌన్సిలర్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ వద్ద దాదాపు 1000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ప్రతి శనివారము, పౌర్ణమి రోజు క్రమం తప్పకుండా పేద ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నానని, ఈ కార్యక్రమం తనకు ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని అన్నారు.

## టీడీపీలోకి 20 కుటుంబాల చేరిక



ముద్దనూరు , నవంబర్ 14 ప్రభాతవార్త:
ముద్దనూరు మండలానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. శనివారం జమ్మలమడుగులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాదన్నగారిపల్లె, కొనాపురం గ్రామాలకు చెందిన మాజీ వైసీపీ సర్పంచ్ జయరామనాయుడు ఆధ్వర్యంలో సుమారు 20 కుటుంబాల వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో నాగరాజు, రాజకులయప్ప, సుబ్బన్న, నరసింహులు, వెంకటసుబ్బయ్య, వెంకటయ్య, శివయ్య, బ్రహ్మం, వెంకటేష్, వెంకటరమణ, సుబ్బరాయుడు, సుధాకర్, సాయి, గణేష్, వీరయ్య, వల్లి, దస్తగిరి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయుడు, మాబు, చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

## ప్రపంచ మధుమేహ దినోత్సవం



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త
ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రోటరీ క్లబ్ ప్రొద్దుటూరు ఆధ్వర్యంలో వాసవి సర్కిల్ నుండి రామేశ్వరం బైపాస్ రోడ్డులోని ముక్తియార్ మిల్ సమీపంలో ఉన్న అమ్మ నాన్న మదర్ థెరిసా వృద్ధాశ్రమం నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఉచితంగా షుగర్ (మధుమేహం), బీపీ పరీక్షలు నిర్వహించి, అనంతరం వారికి అల్పాహారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు కొవ్వూరు రమేష్ రెడ్డి, కార్యదర్శి శ్రీధర శర్మ, వైస్ ప్రెసిడెంట్ రవి కుమార్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ,నాగ సునీల్ కుమార్, సభ్యులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్లు, జీవి రామణచారి పాల్గొన్నారు. వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు, సేవా కార్యక్రమాలకు రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

## సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి



చౌడేపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త
పుస్తక పఠనంతో జ్ఞానవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు 59వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక లైబ్రేరియన్ సోమశేఖర్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలను సెల్ ఫోన్ల వల్ల కలిగే అనర్థాలను వివరించారు చిన్నతనం నుంచి గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు అనంతరం బాలల దినోత్సవం జరుపుకున్నారు జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి కృష్ణమూర్తి బాలురు బాలికల వసతి గృహ వార్డెన్లు సురేష్ దీపారాణి స్థానికులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి రూ.1.16 లక్షల విరాళం

పీలేరు నవంబర్ 14 ప్రభాతవార్త:
పట్టణంలోని మోడల్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి సాయిబాబా ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మల్లికార్జున, ఆయన తనయుడు డాక్టర్ ఉదయ్‌కిరణ్ రూ.1,16,000 విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ఆలయ ధర్మకర్త దేవిరెడ్డి వెంకట రమణారెడ్డికి అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి లేదా రేణుకాదేవిని సంతానోత్పత్తి దేవతగా భక్తులు ఆరాధిస్తారని పేర్కొన్నారు.

## గ్రామ సర్పంచు వార్డు నామినేషన్ కేంద్రాలు

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త
నేటి నుంచి మూడు రోజులు పాటు సర్పంచ్ వార్డు నెంబర్లకు నామినేషన్లు స్వీకరిస్తారు 1)లక్కిరెడ్డిపల్లి 2 స్వర్ణ గ్రామ భవనం పరిధిలోని పంచాయతీలు లక్కిరెడ్డిపల్లి రెడ్డివారిపల్లి బూడిదంటపల్లి బ్రాహ్మణ గుడి 2)కోనంపేట స్వర్ణ గ్రామం భవనం పరిధిలోని కోనంపేట పాలెం గొల్లపల్లి దప్పేపల్లి 3) దీన్నేపాడు స్వర్ణ గ్రామం భవనంలో దిన్నెపాడు అప్పగుండయ్యగారి పల్లి 4) కుర్నూతల స్వర్ణ గ్రామం నందు కుర్నూతల, పందిళ్ళపల్లి, కస్తూరి రాజు గారి పల్లి 5) మద్దిరేవుల స్వర్ణ గ్రామ భవనం నందు మద్దిరేవుల చౌటపల్లి అనంతపురం, కాకులవరం గ్రామాల పరిధిలోని స్వర్ణ గ్రామ భవనం నందు నామినేషన్లు వేసుకోవచ్చని ఎన్నికల అధికారి తెలిపారు.

## న్యూమోనియా లేకపోతే బాల్యం బాగుంటుంది



తొండూరు నవంబర్14 ప్రభాతవార్త:
ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తొండూరు యందు డాక్టర్ నహీదా ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి న్యూమోనియా గురించీ అవగాహన కలిగించారు. న్యూమోనియా వ్యాది శ్వాసకోశాలకు సంబందించిన వ్యాధి ముఖ్యంగా 5 సంవత్సరంలలోపు పిల్లల మరణాలకు కారణమవుతుందని కావున న్యూమోనియా వలన సంబవించే మరణాలను తగ్గించాలిని నవంబర్ 12 వ తేదీ నుండి పీబ్రవరి 28 వ తేదీ వరకు తల్లులకు అవగాహన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియచేశారు. అలాగే మల్లెల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం నందు5 సంవత్సరంలోపు పిల్లల తల్లులతో న్యూమోనియా గురించీ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అదికారి మల్లయ్య వ్యాధి లక్షణాలు, చికిత్స, ముందుజాగ్రత్తలు, త్వరగా గుర్తించడం గురించీ అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు సాఫీగా జరగడానికి సహకరించండి



తంబళ్లపల్లె నవంబర్ 14 ప్రభాతవార్త ః
తంబళ్లపల్లె మండలంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుండె మూడో విడతలో జరిగే పంచాయితీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సాఫీగా జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మొలకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి హెచ్చరించారు. శనివారం క్రాస్ రోడ్ లో పంచాయతీ ఎన్నికలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికలలో దౌర్జన్యాలు, గొడవలు, రాళ్లు, కర్రలు విసిరితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీ షీటర్లు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడం, చట్ట వ్యతిరేక కార్యక్రమాలను ప్రోత్సహించడం జరిగితే కేసులతో వారి జీవితాలు అంధకారం అవుతాయని సూచించారు. ప్రజాస్వామ్య బద్ధంగా పంచాయతీ ఎన్నికలు జరిగి ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో పోలీసుల తో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఓటర్లలో చైతన్యం నింపి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి కృషి చేస్తామన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై టి అనిల్ కుమార్, ఎస్ఐ నజీర్, పోలీస్ సిబ్బంది, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చైతన్య సర్వీస్ సొసైటి సేవలు భేష్

### మున్సిపల్ ఛైర్మెన్ శ్రీరామ్ చినబాబు

మదనపల్లె, ఆగస్టు 14 ప్రభాతవార్త :
పట్టణ సమీపంలోని దేవతానగర్‌లో చైతన్య సర్వీస్‌సొసైటి సేవలు అభినందనీయమని మున్సిపల్ ఛైర్మెన్ శ్రీరామ్ చినబాబు కొనియాడారు. శనివారం చైతన్య సర్వీస్ సొసైటిలో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మున్సిపల్ ఛైర్మెన్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ బావిపౌరులని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. చైతన్య సర్వీసు సొసైటి నిర్వాహకులు పిల్లల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం ఛైర్మెన్‌ను సొసైటి నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలకు ఛైర్మెన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ సెక్రటరీ కవితారాణి, డాక్టర్ జీవిఎస్.బాబు, వ్యవస్థాపకులు ఎంపి ఆనందన్, సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు ఛైర్మెన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఛైర్మెన్

## గ్రంథాలయంలో బాలల దినోత్సవం



తంబళ్లపల్లె నవంబర్ 14 ప్రభాతవార్త ః
తంబళ్లపల్లె మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం బాలల దినోత్సవ సందర్భంగా మాజీ దివంగత ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయుడు వెంకట నారాయణ, గ్రంథాలయ అధికారి జిలాని భాషలు జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించారు. జవహర్లాల్ నెహ్రూ దేశ స్వాతంత్రం కోసం చేసిన కృషి, భారతదేశ ప్రధానిగా దేశానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఆయన స్ఫూర్తితో దేశం కోసం ప్రతి విద్యార్థి నిస్వార్థ సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుక



వేంపల్లి: నవంబర్ 14 ప్రభాతవార్త
వేంపల్లిలోని శ్లోక స్కూల్ నందు నవంబరు 14వ తేదీ బాలల దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని, ఉత్తమ విద్య మనదేశ భవిష్యత్తుకు ఎంతో అవసరమని పిల్లలకు సందేశం ఇచ్చారు. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం నందు ప్రిన్సిపల్ శ్రీదేవి, చంద్రశేఖర్‌రెడ్డి, తదితర ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న వంతెనకు మరమ్మత్తులు చేపట్టండి


వంతెనను పరిశీలిస్తున్న దృశ్యం


మదనపల్లె, ఆగస్టు 14 ప్రభాతవార్త :
పట్టణ నడిబొడ్డున మున్సిపల్ కార్యాలయం సమీపాన ఉన్న వంతెన శిధిలావస్థకు చేరుకొందని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని బహుజన యువసేన అధ్యక్షులు పునిత్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం శిధిలావస్థలో ఉన్న వంతెనను ఆయన పరిశీలించి మరమ్మత్తుల విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ వంతెన గుండా నిత్యం పాఠశాలల విద్యార్థులు, మహిళలు, సామాన్య ప్రజలు రాకపోకలను సాగిస్తుంటారన్నారు. వంతెన శిధిలావస్థకు చేరుకోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గతంలో అనేక ప్రమాదాలు కూడా ఈ వంతెన వద్ద జరిగాయన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి వంతెనకు మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు.

## టీడీపీ పార్టీలోకి కుటుంబాలు చేరిక



వేంపల్లి: నవంబర్ 14 ప్రభాతవార్త
రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వేంపల్లి మండలం ముత్తుకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. గ్రామానికి చెందిన అసోం పవన్ కుమార్ రెడ్డి, తుపాకుల గంగాధర్ రెడ్డి, మాలపాటి గోవర్ధన్ రెడ్డి, శిరిగిరెడ్డి సాయి తులసి రెడ్డి, లింగాల కర్ణాకర్ రెడ్డితో పాటు మొత్తం 11 కుటుంబాలు వేంపల్లి టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా అజ్జుగుట్టు రఘునాథరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, రానున్న రోజుల్లో టీడీపీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు టీడీపీ నాయకులు తుపాకుల పకీర్ రెడ్డి, శిరిగిరెడ్డి నారాయణరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామగంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్



వేంపల్లి: నవంబర్ 14 ప్రభాతవార్త
రానున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వేంపల్లి సీఐ నరసింహులు, పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తం రాజు, రూరల్ సీఐ శాంతిలాల్ ఆధ్వర్యంలో చింతరాంపల్లి, పక్కీరుపల్లి గ్రామాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన రిజిస్ట్రేషన్ (ఆర్సీ) రికార్డులు లేని 9 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, ఎవరూ ఎన్నికల అక్రమాలకు పాల్పడవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.అలాగే రోడ్డు భద్రతా నియమాలు, ప్రమాదాల నివారణ, మహిళల భద్రత కోసం శక్తి యాప్ వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 సేవలపై ప్రజలకు వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, హుస్సేన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పెన్షనర్ల ఆత్మీయ సమ్మేళనం



నందలూరు , నవంబర్ 14 ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని గొబ్బిళ్ళ అక్షర స్కూల్‌లో శనివారం నిర్వహించిన నందలూరు మండల పెన్షనర్ల ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాజంపేట శాఖ అధ్యక్షుడు పిల్లి పిచ్చయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ అనేది ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదని, ఉద్యోగులు తమ సుదీర్ఘ సేవలకు ప్రతిఫలంగా పొందే హక్కు అన్నారు. పెన్షనర్ల హక్కుల పరిరక్షణకు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అసోసియేషన్ ముఖ్య సలహాదారు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. ఈశ్వరయ్య మాట్లాడుతూ మండలంలోని పెన్షనర్లందరూ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ కార్యవర్గంలో ఖాళీగా ఉన్న వైస్ ప్రెసిడెంట్ పదవికి ప్రకాశరావును, జాయింట్ సెక్రటరీ పదవికి చంద్రమ్మను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రెడ్డి వరప్రసాద్, జనరల్ సెక్రటరీ పి. ఎల్లయ్య, సలహాదారు బి. రామచంద్రయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.బి. ప్రతాప్ దేవరం, జాయింట్ సెక్రటరీ జి. వెంకటరమణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఆర్.ఎస్. మోలానా, రవి, అక్షర స్కూల్ కరస్పాండెంట్ గొబ్బిళ్ళ త్రినాథ్, పలువురు పెన్షనర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవనశైలితో మధుమేహం నియంత్రించవచ్చు

పీలేరు నవంబర్ 14 ప్రభాతవార్త:



యువతలో మధుమేహం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని, దీన్ని ఆరోగ్యకరమైన జీవనశైలితో నియంత్రించవచ్చని పీలేరులోని శ్రీ చక్ర హాస్పిటల్ వైద్యురాలు, ఎండీ జనరల్ మెడిసిన్, ఫెలోషిప్ ఇన్ డయాబెటిస్ డాక్టర్ ఏ. శ్వేతా రాణి తెలిపారు. నవంబర్ 14 ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ప్రజలకు వ్యాధిపై అవగాహన కల్పిస్తూ పలు ఆరోగ్య సూచనలు చేశారు. మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ తగ్గడం, అధిక బరువు, జంక్ ఫుడ్, నిద్రలేమి మధుమేహానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయని అన్నారు. మధుమేహాన్ని నిర్లక్ష్యం చేస్తే గుండె, మూత్రపిండాలు, కళ్లతో పాటు నరాలపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. 30 ఏళ్లు పైబడినవారు, కుటుంబంలో మధుమేహ చరిత్ర ఉన్నవారు, అధిక బరువు, రక్తపోటు, కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు క్రమం తప్పకుండా షుగర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, తీపి పదార్థాలు, జంక్ ఫుడ్ తగ్గించడం, ఆరోగ్యకరమైన బరువును కాపాడుకోవడం ద్వారా వ్యాధిని నివారించవచ్చని చెప్పారు. మధుమేహ బాధితులు వైద్యుల సూచనల మేరకు మందులు వాడుతూ, క్రమం తప్పకుండా కంటి, మూత్రపిండాలు, పాదాల పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముందస్తు గుర్తింపు, సరైన జాగ్రత్తలు, ఆరోగ్యకరమైన జీవనశైలితో మధుమేహాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చని డాక్టర్ శ్వేతా రాణి పేర్కొన్నారు.


## ఘనంగా చాచా నెహ్రూ జయంతి వేడుక



పీలేరు నవంబర్ 14 ప్రభాతవార్త:
పీలేరు పట్టణంలోని అజంతా స్ట్రీట్ అంగన్‌వాడీ కేంద్రంలో చాచా నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం బాలల దినోత్సవ వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలు అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు మాట్లాడుతూ మన భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని అన్నారు. నెహ్రూ బాలలపై చూపిన ప్రేమాభిమానాలను పిల్లలకు వివరించారు. పిల్లలంటే ఎంతో ఇష్టపడే నెహ్రూను చిన్నారులు ప్రేమగా 'చాచా' అని పిలిచేవారని చెప్పారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని ఆయన విశ్వసించేవారని, చిన్నారులు బాగా చదువుకొని, మంచి అలవాట్లను అలవర్చుకొని, వారు దేశానికి గొప్ప పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించేవారని పేర్కొన్నారు. నెహ్రూ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి, ఉత్తమ భారత పౌరులుగా ఎదగాలని పిల్లలకు సూచించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తలు కె. చిన్నమ్మ, రెడ్డమ్మ, లక్ష్మీదేవి, హెల్పర్లు ఎస్. రాబియా ఖాదిర్, లోహిత తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయాలి

వేంపల్లి: నవంబర్14 ప్రభాతవార్త
నవంబర్ 22 నుంచి 26 వరకు బెంగళూరులో నిర్వహించనున్న ఏఐటీయూసీ 43వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు బళ్ళారపు రామాంజనేయులు పిలుపునిచ్చారు.శనివారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్మిక పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 44 కార్మిక చట్టాల స్థానంలో తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు, ప్రమాద బీమా, పెన్షన్, పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అమలు చేయాలని కోరారు. అలాగే అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాలు అమలు చేయాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, స్కీమ్ వర్కర్లకు నెలకు రూ.42 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న జాతీయ మహాసభలను కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాలాజీ, మండల అధ్యక్షుడు నాగేశ్వరావు, సిద్దయ్య, చలపతి, రమణ, గంగయ్య, రామాంజి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మంగారి జయంతికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

బ్రహ్మంగారిమఠం నవంబర్ 14 ప్రభాతవార్త
భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన జగద్గురు శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి జయంతి మహోత్సానికి మఠాధిపతి వీరధర్మజ వేంకటాద్రి స్వామి వారి ఆదేశాలమేరకు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌ని జయంతి మహోత్సానికి రావాలని ఆహ్వానించిన మేనేజర్ పిపిఎన్ ప్రసాద్, మఠాధిపతి సోదరుడు దత్తాత్రేయ స్వామి, ఆహ్వానించారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బ్రహ్మంగారి జయంతి మహోత్సవాలకు వస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ మండల నాయకులు ఎస్.ఆర్. శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**రామసముద్రం నవంబర్ 14 ప్రభాతవార్త**

మండలంలోని పెద్దకురపల్లి మండల పరిషత్ మోడల్ ప్రాథమిక ఇంగ్లీష్ మీడియం పెద్దకురపల్లి పాఠశాల యందు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా నవంబర్ 14నశనివారం ఘనంగా బాలల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, బాలల దినోత్సవం ఎందుకు జరుపుకుంటామో విద్యార్థులకు వివరించారు. బాలల దినోత్సవం జరుపుకోవడం ముఖ్య ఉద్దేశం దేశంలో పిల్లలకు మెరుగైన భవిష్యత్తు, విద్య, ఆరోగ్యంపై అవగాహన పెంచడమని, నేటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులని, వారిని బాగా చూసుకోవాలని నెహ్రూ భావించేవారని తెలిపారు. 1954లో ఐక్యరాజ్యసమితి బాలల దినోత్సవం నిర్వహించాలని ముందుగా ప్రకటించిందని, 1964లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మరణించడంతో మొదటి ప్రధానమంత్రి జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నెహ్రూకి పిల్లలు అంటే చాలా ఇష్టమని, పిల్లలు కూడా నెహ్రూను ముద్దుగా చాచా నెహ్రూ అనేవారని చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా పిల్లలకు తగిన స్వేచ్ఛ ఇచ్చి, వారి హక్కులను కాపాడుతూ, క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించడానికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, పరుగు పందెం, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు బహుమతులుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి. శాంతి, ఉమామహేశ్వరి, ఈశ్వరయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం




**నందలూరు, నవంబర్ 14 ప్రభాతవార్త:**

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, అందుకే చిన్నారులు ఆయనను ప్రేమగా చాచా నెహ్రూ అని పిలుచుకునేవారని తెలిపారు. బాలల భవిష్యత్తు దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉందని భావించిన నెహ్రూ విద్య, బాలల అభ్యున్నతికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతోపాటు విజ్ఞానాన్ని విస్తరించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠకులకు ఉపయోగపడే వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కృపానందం, గ్రంథాలయ సిబ్బంది ఎం.రవి, పాఠకులు సి. సుబ్రహ్మణ్యం, రెడ్డయ్య, నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ బీజేపీలో మరో కీలక చేరిక

**: స్వతంత్ర కౌన్సిలర్ ఉప్పుటూరు రాజా సులోచన బీజేపీలో చేరిక**

**బద్వేలు అర్బన్, నవంబర్ 14,ప్రభాత వార్త**

జనతా పార్టీ బద్వేల్ నియోజకవర్గంలో తన బలాన్ని మరింత పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీలోని 31వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఉప్పుటూరు రాజా సులోచన బీజేపీలో చేరారు. బీజేపీ కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు పార్టీ నాయకులు కాషాయ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ఈ చేరిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, బద్వేల్ రూరల్ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కార్యదర్శి నాగిరెడ్డి సుజాత, అట్లూరు మండల అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, బి.కోడూరు మండల అధ్యక్షుడు రవిచంద్ర, కాశినాయన మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి తిరుపాలయ్య, కాశినాయన మండల ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కంభం వెంకటసుబ్బారెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.



# నేటి బాలలే రేపటి పౌరులు : ఎమ్మెల్యే



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, ఆగస్టు 14 ప్రభాతవార్త :**

నేటి బాలలే రేపటి పౌరులని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం అమ్మచెరువుమిట్ట సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వెలుగు సంస్థ మానసిక దివ్యాంగులకు అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని, సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. అనంతరం జవహర్‌లాల్‌నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరింపచేశాయి. బాలల దినోత్సవ సందర్భంగా చిన్నారులు అందరికి స్వీట్లు పంచిపెట్టి బహుమతులు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. స్కూల్ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజి సమస్యను తక్షణం పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు స్కూల్ సెక్రటరీ ఉదయమోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, వార్డెన్ స్వీటీ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం




**ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 14 ప్రభాతవార్త**

సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం పురస్కరించుకుని శనివారం పట్టణంలోని అందిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ వద్దగల ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహము నందు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యధికారి కటారు మానస పాల్గొని నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. బాలలు విద్యతోపాటు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. బాలికలు పీరియడ్స్ టైమ్‌లో తీసుకోవలసిన జాగ్రత్త లను వివరించారు. సిర్డ్ సొసైటీ ప్రెసిడెంట్ ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ మానస 85మందిబాలికలకు వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో హాస్టల్ వెల్ఫేర్ అధికారి సత్యవతి, సొసైటి సభ్యులు చంద్ర ఓబులరెడ్డి, అల్లాబకస్, గంగాదేవి, రమణమ్మ, వార్డ్ హెల్త్ సెక్రటరీ పద్మావతి పార్మసిస్ట్ దినేష్, ఆశాలు పుష్పకుమారి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ ఎక్సలెంట్ సర్టిఫికెట్ అవార్డు పొందిన గ్యారంపల్లి జూనియర్ కళాశాల

**పీలేరు నవంబర్ 14 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని కంభంవారిపల్లి మండలంలోని గ్యారంపల్లి గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్ నెట్ జీరో హెల్తీ క్యాంపస్ ప్రోగ్రామ్ నందు సమిష్టిగా విశేష కృషి చేసినందుకు మరియు పచ్చదనం, పరిశుభ్రత, క్లీన్ అప్ డ్రైవ్ నందు నైపుణ్యం ప్రదర్శించినందుకు మరియు నంబర్ వన్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్స్టిట్యూట్ గా ఎన్నికైనందుకు అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ బసవన్న గౌడ స్టేట్ ఎక్సలెంట్ అవార్డు సర్టిఫికెట్ను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం చెన్నకేశవులకు అందచేశారు. ముఖ్యఅతిథిగా గ్యారంపల్లి ఎంపీటీసీ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ స్పృహ, పోషకాహారం పై అవగాహన, బాధ్యతయుతమైన జీవనశైలి పెంపొందించుకోవాలని విద్యార్థులను కోరారు. అన్నమయ్య జిల్లా నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కోఆర్డినేటర్ బసవన్న గౌడ విద్యార్థులు కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా, చైల్డ్ న్యూట్రీ గార్డెన్ ఏర్పాటు చేసినందుకు విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. పీలేరు క్లస్టర్ కోఆర్డినేటర్ రాహుల్ సాయి సభను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా మొక్కలు నాటి నీరు పోసి, వివిధ కూరగాయలను పండించి, ప్రకృతి పట్ల ప్రేమతో పాటు బాధ్యతయుతమైన ప్రవర్తన అలవరచుకోవాలన్నారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లా నోడల్ ఆఫీసర్ మరియు బోటనీ లెక్చరర్ షకీలా అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, కళాశాలను ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన, పర్యావరణ సహిత ప్రాంగణంగా తీర్చిదిద్దాలని అదేవిధంగా బాధ్యతాయుతమైన భవిష్యత్ తరాలను నిర్మించడమే నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. కళాశాల ప్రాంగణంలో నెట్ జీరో హెల్తీ క్యాంపస్ క్లీనప్ డ్రైవ్ నందు విశేష కృషి చేసిన షకీల్ అహమ్మద్ ను, అతిథులను ప్రిన్సిపాల్ చెన్నకేశవులు శాలువాలతో సత్కరించారు. అధ్యాపకులు సయ్యద్ బాషా, రాజశేఖర్, జయ, ఆజా వలి పాల్గొని సభను జయప్రదం చేశారు.




# విద్యార్థులకు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు



**వేంపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త**

వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థులు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషశ్రీ తెలిపారు. ఈ నెల 12న కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ డ్రైవ్‌లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించారు. హ్యుందాయ్ మోబిస్ కంపెనీకి నలుగురు, ఇసుజు కంపెనీకి ఆరుగురు, మొబైల్ తయారీ కంపెనీకి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషశ్రీ, ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ సయ్యద్ మసూద్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు.

# స్థానిక ఎన్నికల నిర్వహణకు పోలీసుల సన్నద్ధం



**ముద్దనూరు, నవంబర్ 14 ప్రభాతవార్త:**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపడుతోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ముద్దనూరు పోలీస్ స్టేషన్‌లో సీఐ నగేష్ బాబు మండలంలోని మహిళా పోలీసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల నిర్వహణ, ముందస్తు సన్నద్ధత, శాంతిభద్రతల పరిరక్షణ, సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. గ్రామాలు, పట్టణ పరిధిలో ఎక్కడైనా ఎన్నికలకు సంబంధించి సమస్యలు, వివాదాలు లేదా అవాంఛనీయ పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నట్లు గుర్తించిన వెంటనే పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని, అందిన సమాచారాన్ని ఆలస్యం చేయకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖ సమన్వయంతో పనిచేయాలని సీఐ నగేష్ బాబు మహిళా పోలీసులకు సూచించారు.

నేటి బాలలే రేపటి పౌరులు

# విద్య ఉంటే ఉజ్వల భవిష్యత్తు



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

నేటి బాలలే రేపటి పౌరులుగా విద్య ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆనాడు భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టిన రోజు పురస్కరించుకొని శనివారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ప్రిన్సిపాల్ విజయ్ నివాళులర్పించారు అనంతరం విద్యార్థులచే కిచెన్ గార్డెన్ మొక్కల నాటి కార్యక్రమంలో నిర్వహించారు. మొదట భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జీవిత చరిత్ర గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించగా వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశాడు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణ విజయలక్ష్మి ఝాన్సీ విద్యార్థులు పాల్గొన్నారు.

నామినేషన్ కేంద్రాల వద్ద

# పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

**ఒంటిమిట్ట , నవంబరు.14(, ప్రభాతవార్త)**



పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పని ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు శనివారం మండల ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఒంటిమిట్ట మండల ప్రజలతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ సమయంలో గానీ ఎన్నికల సమయంలో గానీ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలను హెచ్చరించారు. కడప జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం నామినేషన్ ఎన్నికల సమయంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితోపాటు ఇద్దరు ప్రతినిధులకు మాత్రమే కేంద్రంలోకి వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. కేంద్రాల వద్ద ర్యాలీలు, సమావేశాలు, గుంపులు గుంపులుగా ఉండడం అవకాశం ఉండదన్నారు. కేంద్రాల నుంచి 100 నుంచి 200 మీటర్ల దూరం వరకు జన సమూహాలు ఉండడం ,నినాదాలు చేయడం, ప్రచార కార్యక్రమాల నిర్వహించడం నిషేధంపై ప్రభుత్వం పూర్తి ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపాడు. క్షేత్రస్థాయి పోలీస్ అధికారుల ఆదేశాల ప్రకారం ఒంటిమిట్ట మండల వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ 30, 163 బి ఎన్ ఎస్ ఎస్ నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయని నామినేషన్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, డ్రోన్ల పర్యవేక్షణతో కూడిన నిగా ఉంటుందన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు మండల ప్రజలందరూ పోలీసు వారితో సహకరించాలని పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా సాగే విధంగా చూడాల్సిన బాధ్యత మండల ప్రజానీకానిపై ఆధారపడి ఉందని ఈ సందర్భంగా మండల ప్రజలకు తెలియజేశాడు.

# ఆటపాటలతో అలరించిన బాలల దినోత్సవం




**ఖాజీపేట నవంబర్ 14 ప్రభాతవార్త**

భీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో నవంబర్ 14న బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు, వినోదభరిత ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, పిల్లల ప్రవర్తన పెద్దల ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందని, పిల్లలు పెద్దలు చెప్పే మాటల కంటే వారి చేతలను ఎక్కువగా గమనించి అనుసరిస్తారని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ ప్రవర్తనతో పిల్లలకు ఆదర్శంగా నిలవాలని, మంచి విలువలను ముందుగా తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ, బాలల దినోత్సవం ప్రతి విద్యార్థి జీవితంలో మంచి మార్పుకు నాంది కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భీరం శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, అబ్దుల్ కలాం స్ఫూర్తిదాయకమైన కలల సందేశాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**తొండూరు నవంబర్ 14 ప్రభాతవార్త :**

స్థానిక తొండూరు గ్రామం నందు గల గ్రంథాలయంలోమన దేశ మొదటి ప్రధాని జవహరలాల్ నెహ్రూ చిత్రపటం నకు అంగన్వాడీ టీచర్ సుజాత , శ్రీదేవి పిల్లల సమక్షంలో పూలమాలవేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించడం జరిగింది సుజాత మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాల వంటివి నేటి దినాలలో గ్రంథాలయాలను ఉపయోగించుకొని ఎంతో జ్ఞానాన్ని సంపాదించవచ్చని తెలియజేశారు. గ్రంథాలయానికి వెలగా వెంకటప్ప , గాడిచర్ల హరి సర్వోత్తమ గ్రంథాలయాలకు ఎనలేని సేవ చేశారు వారి కృషిని గురించి వివరించారు గ్రంథాలయాలు ఇంతగా అభివృద్ధి చెందడానికి వారు తమ సొంత ఆస్తులను ఖర్చు చేశారు ప్రభుత్వమందిస్తున్న ఈ మంచి వసతులను పిల్లలందరూ వినియోగించుకొని ప్రపంచ జ్ఞానాన్ని జనరల్ నాలెడ్జ్ ను పెంపొందించుకొన వలసినదిగా గ్రంథాలయ అధికారులు స్వరూప రాణి తెలియజేశారు. ఈ వేడుకలు పిల్లలు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**కలకడ నవంబర్ 14 ప్రభాతవార్త :**

బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కలకడ గ్రంథాలయ శాఖ అధికారి అమరనాథ తెలిపారు. మండల కేంద్రమైన కలకడలో ఉన్న గ్రంథాలయ శాఖలో నిర్వహిస్తున్న 59వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వారోత్సవాలను ప్రారంభించి సరస్వతి పూజ నిర్వహించి, చిల్డ్రన్స్ డే ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు గ్రంథాలయాన్ని సందర్శించి మీ జ్ఞానాన్ని పెంచుకోవాలని ఆయన సూచించినట్టు తెలిపారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలు, కథల పుస్తకాలు, చదవడం వల్ల జ్ఞానాన్ని పొందుతారని తెలిపారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచి పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం

# ప్రశాంతమైన ఎన్నికల నామినేషన్‌ను సహకరించాలి

**పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:**


పోరుమామిళ్ల మండలంలోని నామినేషన్ క్లస్టర్ హెడ్ క్వార్టర్ లు అయిన పోరుమామిళ్ల టౌన్, రంగసముద్రము, అక్కల్ రెడ్డిపల్లె, టేకూరుపేట, టి. చల్లగిరిగేల క్లస్టర్ హెడ్ క్వార్టర్ లను శనివారం పోరుమామిళ్ల ఎస్ ఐ వారి సిబ్బందితో కలిసి పరిశీలించారు. గ్రామ పంచాయితీ ఎన్నికల నామినేషన్ సెంటర్ల వద్ద కావలసిన బందోబస్తు ను పటిష్టంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోరుమామిళ్ల ఎస్ఐ మాట్లాడుతూ 144 సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటిస్తూ ప్రశాంతమైన ఎన్నికల నామినేషన్ నిర్వహణకు సహకరించాలని తెలిపారు.



# ఆంజనేయస్వామికి మకర తోరణం బహూకరణ

**చౌడేపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త**

సత్య ప్రమాణాలకు ప్రసిద్ధి చెందిన రాజనాలబండ క్షేత్రపాలకుడు శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి వారికి భక్తులు విలువైన కానుకలను సమర్పించారు. తిరుపతికి చెందిన విశ్రాంత ఏఎస్ఐ శ్రీరామ్ ఆనంద్ శనివారం స్వామివారికి రూ. 20 వేల విలువైన మకర తోరణంతో పాటు, రూ. 10 వేల విలువ చేసే రెండు ముక్కుపుడకలను బహూకరించారు. పుంగనూరు టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో దాత ఈ కానుకలను ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దాతకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి రమణ, ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




స్వామివారికి మకర తోరణం అందిస్తున్న దాతలు

# రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహం వద్దు చదువే ముద్దు నినాదం..

**రాయచోటి, నవంబర్ 14,ప్రభాతవార్త:**

బాల్య వివాహం చేయడం చెట్ట రీత్యా నేరం అని ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రేఖ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు చిల్డ్రన్స్ డే సందర్భంగా పిల్లలకు రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ మారేజ్ ఫ్రీ భారత్ నినాదం లో భాగంగా జస్ట్ రైట్స్ వారి సహకారం తో రంగోలి ముగ్గుల పోటీ లునిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలియజేసారు. ఆడవారికి 18 సంవత్సరాలలోపు, మగ వారికి 21 సంవత్సరాల లోపు వివాహం చేయరాదనియు, ఆలా చేసినట్లుయితే వారి తల్లిదండ్రుల పైన, పెద్దల పైన, చివరికి పురోహితుని పైన రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని, అందువల్ల బాల్య వివాహం వద్దు, చదువేముద్దు అనే నినాదంతో ముందుకు వెళ్ళాలని వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు ప్రసన్న కుమార్ మాట్లాడుతూపాఠశా లో గాని బయట ప్రదేశ్ లలో గాని పిల్లలను ఇబ్బంది పెట్టిన హేళన చేసిన వారిపై న చట్ట ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని తెలిపారు. పిమ్మట రెడ్స్ సంస్థ ప్రతి నిది వెంకటరమణ మాట్లాడుతు బాలల అక్రమ రవాణా గురించి వివరిస్తూ, పిల్లలకు వారికి తెలియ కుండా ఇతర ప్రదేశాలకు తరలించి, వారిని లైంగిక వే దింపులకు గురి చేయడం, వారి చేత పనులు చేయించడం జరుగుతుందని, వీటి గురించి సమాచారం తెలిసిన 1098కు దయల్ చెయ్యాలన్నారు. పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని వివరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, రెడ్స్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# అంగన్వాడీ నందు న్యూమోనియాపై అవగాహనా సదస్సు

**సుండుపల్లె, నవంబర్ 14,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పెద్దినేనికాల్వ గ్రామం తో టిమాలపల్లె అంగన్వాడీ కేంద్రం నందు న్యూమోనియాపై డాక్టర్ శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం జరిగినది. న్యూమోనియా కార్యక్రమం నవంబర్ 12 నుండీ ఫిబ్రవరి నెల 28 వరకు అన్ని గ్రామాలలో ఆశా కార్యకర్తలు ద్వారా సర్వే నిర్వహించడం జరుగుతుందనియు, వ్యాధి ఉన్నవారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చికిత్స అందిచడం జరుగుతుందనియు, న్యూమోనియా ఊపిరితీతులకు వస్తుందనియు, న్యూమోనియా సోకితే శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుందనియు, ఇది ముఖ్యంగా 5సంవత్సరం లోపు పిల్లలకు ఎక్కువ వచ్చే అవకాశం ఉందనియు, వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి మరియు దీర్ఘకాళిక వ్యాధులు ఉన్నవారికి వచ్చే అవకాశం ఉందనియు, ముఖ్యంగా ఐదు సంవత్సరాలులోపు పిల్లలో వ్యాది సోకితే డొక్కాలు ఎగరేయడం, ముక్కు పూటలు ఎగరేయడం, వేగంగా శ్వాస తీసుకోవడం, దగ్గు, జలుబు, జ్వరం ఎక్కువ ఉండడం, పిల్లలు సరిగా పాలు తాగలేకపోవడం జరుగుతుందని తెలియజేసారు. ఈ లక్షణలు లుంటే వెంటనే చికిత్స పొందాలనియు కావున 5లోపు పిల్లలకు వ్యాదినిరోధక పీసీవీ టీకా వేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ వీర నారాయణ, ఎఎన్ఎంలు మెహరన్ బీ, అమరావతి ఆశాలు పాల్గొన్నారు.